:: “సుందరకాండ పఠనం” - కార్యక్రమ ప్రారంభంలో ... :: (11.09.2020)

**01.** పల్లవి :
విచ్చేయవమ్మా వెన్నెల బొమ్మ !
మచ్చిక మరుని ఢాక మగువ నీ రాక !! !! విచ్చేయవమ్మా !!

**02.** చరణం :
పంచల పసిండి నిగ్గువచ్చి దేరే సిగ్గు !
వంచన వలపు తీపు వాలుకచూపు !
కంచెపుంబాల కూడుకాకలనీవాడు !
మంచెపునీ తలంబ్రాలు మట్టిపాదాలు ! !! విచ్చేయవమ్మా !!

**03.** చరణం :
కోవిల కొసరుబాట కొమ్మరో నీ మాట !
తావుల చెంగావి నీ తళుకు మోవి !
గోవ జవ్వాది రంగు గుబ్బల నీ మొఱుంగు !
భావజు దాడి రొదలు పాదపు నీ కతలు !! !! విచ్చేయవమ్మా !!

**04.** చరణం :
ముద్దుల నీ నగవు చిమ్ముల రతి బిగువు !
అద్దలింపు కసరు మోహంపు కొసరు !
గద్దరి నీ యలపు వెంకటగిరి తలపు !
అద్దపు నీ మోము మోహనరతి సాము !! !! విచ్చేయవమ్మా !!

- - -